DB14-1-2-TE

# మీరు విశ్వాసం లోంచి పడిపోకుండా ఉండేందుకు కార్యక్రమం - 2.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** ఈరోజు జాన్ ఆంకెర్ బర్గ్ షోలో హైస్కూలు రోజుల్లో సంఘూరాధనలకు క్రమంగా హాజరయ్యే యువతలో 70 శాతం కాలేజీకి లేక యూనివర్సిటీకి వెళ్లినప్పుడు క్రైస్తవ విశ్వాసంలోంచి వెనక్కి జారిపోతున్నారని, గణాంకాలు స్పష్టంగా తెలుపుతున్నాయి. విశ్వాసంలో పెరిగిన వీరు దాన్ని ఎందుకు వదిలిపేస్తున్నారు? యూనివర్సిటీలో చేరగానే తాము యిప్పుడు సండేస్కూల్లో లేమనే సంగతిని విద్యార్ధులు వెంటనే గ్రహిస్తారు. యేసు ఎవరనే విషయాన్ని, క్రైస్తవ్యం ఎలా ప్రారంభమయిందనే అంశాన్ని ప్రొఫెసర్లు ప్రశ్నిస్తుంటారు. యేసు మృతుల్లోంచి లేచాడని ఎలానమ్మడం? బైబిలు ఎలా రూపొందింది? బైబిల్లోని సమాచారాన్ని మనం నమ్మవచ్చునా?

జ్ఞానయుక్తమైన అనుమానాల వలన తమ విశ్వాసాన్ని వదిలి వేశామని 32 శాతం క్రైస్తవ విద్యార్ధులన్నారు. విశ్వసించడంపైన వారినిప్పుడు నమ్మకం కలగడం లేదు. జవాబు చెప్పలేని ప్రశ్నలు చాలా ఎక్కువగా ఉన్నాయని వారు తలుస్తున్నారు.

యేసు నిజమైన దేవుని కుమారుడని తాము నమ్మడం లేదని 63 శాతం యువక్రైస్తవులన్నారు.

యేసు పునరుత్థానుడయ్యాడని తాము నమ్మమని 51 శాతం ప్రజలన్నారు.

68 శాతం పరిశుద్ధాత్మ ఉన్నాడని నమ్మమని చెప్పారు.

కేవలం 33 శాతం, తాము పెద్దైన తర్వాత తమ జీవితాల్లో చర్చికి ముఖ్యత్వం ఉంటుందన్నారు.

ఐతే ఈ ఆలోచనల్ని మార్చగలము. క్రైస్తవేత్తర యూనివర్సిటీలో చేరినప్పుడు నా మనసులోని విశ్వాసాలన్ని సవాలు చేయబడిన సంఘటన నాకు గుర్తున్నది. కనుక, విశ్వాసంలోంచి పడిపోకుండా ఉండేందుకు మీ బిడ్డలు యూనివర్సిటీలో చెరక ముందు నేర్చుకో వలసిన సంగతులని, ఈ కార్యక్రమంకు పేరు పెట్టాను. ఈ కార్యక్రమం కేవలం విద్యార్థులకే కాదు, క్రైస్తవేత్తరులతో కలిసి ఉన్న ప్రతీ క్రైస్తవునికీ అవసరం.

ఈనాటి అంశాన్ని చర్చించే అతిధి డా. డారైల్ బోక్ ఈయన నేడు దేశంలో యేసు చరిత్రను బోదించే పండితులలో ముఖ్యుడు, ప్రపంచ వ్యాప్తంగా లోకా సువార్తను అపోస్తలుల కార్యాలను బోధించే పండితుల్లో ఒకరు. డల్లాస్ ధియోలాజికలు సేమినరీలో కొత్తనిబంధన అధ్యయనాలను బోధించే సీనియరు ప్రొఫెసరు. 30 పుస్తకాలను రచించారు. ABC, CNN, FOX, Discovery చానళ్లలో ప్రసంగించారు. ఈ జాన్ ఆంకేర్ బర్గ్ ప్రత్యేక కార్యక్రమంలో కలుసుకొమ్మని ఆహ్వానిస్తున్నాము.

***

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మ కర్యక్రమానికి స్వాగతం. క్రైస్తవ్యం ఎలా ప్రారంభమయ్యిందని నేను మిమ్ముల్ని ప్రశ్నించినట్లైతే మీరు నాకు జవాబు నివ్వగలరా? కాలేజి చదువుకు, యూనివర్సిటీకి మీరు మీ బిడ్డలను పంపినప్పుడు ఈ ప్రశ్నకు ఏం జవాబివ్వాలో వారికి తెలియకపోతే, యూనివర్సిటీ ప్రొఫెసర్లు మీరు క్రోరేవిదంగాకాక, వేరొక రకంగా ఈ ప్రశ్నకు మీ పిల్లలకు జవాబిస్తారు. వారి విశ్వాసం నశించిపోతుంది. ఆ ప్రశ్నకు నేనీ రోజు జవాబు చెబుతాను.

నేటి మన అతిధి ప్రపంచంలోని ప్రఖ్యాత పండితులలో ఒకరు డా. డారైల్ బోక్ యేసు చరిత్రను గురించిన సుప్రసిద్ధ పండితులలో ఒకరు. లూకా సువార్తను అపోస్తలుల కార్యాముల గ్రంధాల్ని క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. డల్లాస్ ధియోలాజికలు సేమినరీలో కొత్తనిబంధన అధ్యయనాలను బోధించే సీనియరు ప్రొఫెసరు. ఈయన ABC, CNN, FOX, Discovery చానళ్లలో కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. డారైల్ మీరీరోజు ఇక్కడికి రావడం సంతోషం.

కొన్ని అంశాల్ని ప్రజలకోసం తెరపైన చూపించబోతున్నాను. ఇప్పుడు విశ్వవిద్యాలయాల్లో భోదిస్తున్న ప్రొఫెసర్లు చెప్పిన మాటలు. సుప్రసిద్ధులైన ప్రొఫెసర్లు మీరు ప్రజలకు వారి పేర్లు తెలియక పోయినా వీరిని చూడవచ్చు. ఈస్టరు, క్రిస్మసు సందర్భాలలో ప్రత్యేక కార్యక్రమాలు జరిగినప్పుడు ఆయా కార్యక్రమాలకు ఈ ప్రొఫెసర్లను పిలిపించగా వీరు కార్యక్రమాల్ని నడిపిస్తూ ఉంటారు. బార్టు ఎహ్రమాన్ అనే పండితుడు గతంలో దీన్ని గురించి ఈ విధంగా తెలియ జేశాడు "క్రైస్తవ మతం ప్రారంభమైన సందర్భాన్ని చెబుతున్నాను. వారి వాదానికి ఆధారంగా వారివద్ద పుస్తకాలున్నాయి. అపోస్తలులచేతవ్రాయబడిన చెప్పబడుతున్న పుస్తకాలు. కనుక యేసు యొక్కయు, ప్రధమ అపోస్తలుల యొక్కయు అభిప్రాయాలివి. ఐతే, గెలిచిన గుంపు యేసు యొక్కయు, అపోస్తలుల యొక్కయు బోధల్ని ప్రకటించడం లేదు. గెలిచినా గుంపు తాము సనతులమని ప్రకటించుకున్నది. ఐతే, అది అసలైన క్రైస్తవ మత రూపం కాదు. అనేక త్రీవ్ర పోరాటాల తర్వాతనే ఇది విజయాన్ని సాధించింది".

వాల్టర్ బాయెర్ అనే వ్యక్తి 1934 లో అక్ పుస్తకాన్ని వ్రాశాడు. అ పుస్తకం పేరు, విమతములు, సనాతనత్వం, ఆది క్రైస్తవ్యం, అతడు, "అది ప్రపంచంలోని కొన్ని మతాలనుండి, బెదాభిప్రాయాలనుండి మొదటి క్రైస్తవ్యం పుట్టింది. దాదాపు అన్ని ప్రాంతాలలో ఇది అల్పస్థాయిలో స్థిర పడింది" అన్నాడు.

మరింత సంచారం కోసం మరో రెండు ఉదాహరణలు. సరేనా? మతాచార్యుడు స్టీవెన్ ఎల్. డేవిస్, ఈ విధంగా చెప్పాడు. దాదాపు 1900 సంవత్సరాలలో, నజరేయుడైన యేసును గుర్చిన సమాచారానికి కొత్తనిబంధనలో చేర్చబడిన పుస్తకాలే చరిత్రాధరాలని ప్రజలు తలంచేవారు. ఆ తర్వాత ఏం జరిగింది? 1945లో ఈ పరిస్థితి పూర్తిగా మారింది. దీన్ని గురించి మీరు మన ప్రేక్షకులకు వివరించాలి.

ఆండ్రూ సుల్లైవాన్ 'న్యూ రిపబ్లిక్ మాగజైన్'- మునుపటి ఎడిటరు "గత ముప్పై సంవత్సరాలలో అసలైన సువార్తలను మేము కనుగొన్నాము". వాటిల్లో కొన్ని వందల సువార్తలు అధికారిక సువార్తలు కావుగాని, ఆది సంఘపు చర్చిలలో ఇవి కూడా భాగమై ఉన్నాయి.

ఫిలిప్ జెన్ కిన్స్, పెన్సుల్వేనియా రాష్ట్రంలో చరిత్ర మరియు మతాధ్యయనాల మరొక ప్రొఫెసరు ఈయన, "దాచిపెట్టబడిన అనేక సువార్తలు నేడు వెలుగులోకి వచ్చినందున, నేడు మన వద్ద నున్న పుస్తకాలంతగా, ఈ ప్రత్యామ్నాయ గ్రంథాలు కూడా యేసును గురించి తెలుపుతున్నామంటున్నారు. యేసును గురించిన కొత్త వివరణలను వెలికి తీసేందుకు దాచిపెట్టబడిన సువార్తలను పండితులు వాడుకుంటు ఉన్నారు".

ఒక్క సారిగా, మనకు ఈ కొత్త సువార్తలు లభించాయి, ముఖ్యంగా కొత్త యేసు లభించాడు. నిజంగా, అసలు సిసలైన క్రైస్తవ్యం ఇదే అయ్యుండాలి. ఐతే దీన్ని మూడవ, నాలుగవ శతాబ్దపు ప్రజలు అణచివేశారు. దీనిని గురించి మీరు మాకు వివరించాలి.

**డా. డారెల్ బోక్:** చూడండి ఏం జరిగిందంటే 1945 నాగ్ హమ్మాది మర్పులనే పేరుతో కొన్ని పుస్తకాలను కనుగొన్నారు. అనేక బైబిలేతర సువార్తలను పండితులు కనుగొన్నారు. వందలాది సువార్తలని సుల్లైమాన్ చెప్పిన మాట అతిశయోక్తిగా ఉండాలని నా ఆశ, ఎందుకంటే మనం కనుగొన్న సువార్తల సంఖ్యకు, ఈ సంఖ్య కొద్దిగా కూడా దగ్గరగా లేదు. మనం దీన్ని గురించి చర్చిస్తున్నప్పుడు 37,38 సువార్తలు మత్రమే దొరికాయని నేను యిక్కడ చెప్పగలను. వాటిల్లో అనేకం, రెండవ శతాబ్దం తర్వాత దొరికాయి. అవి మొదటి శతాబ్దపు సువార్తలను చెప్పడానికి ఎలాంటి ఆధారాలు లేవు. కనుక మొదటి శతాబ్దంలో వ్రాయబడిన సువార్తల స్థాయిలోకి, ఆతరువాత ఎప్పుడో రెండవ, మూడవ శతాబ్దాలలో వ్రాయబడిన ఈ పుస్తకాలను హెచ్చించడానికి చేసిన ప్రయత్నం. ఇక్కడ కనపడుతున్నది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఊ. ఇక్కడ మేము సువార్తాలనే మాటని వాడినందున. నలుగు బైబిలు సువార్తలను వీటితో కలపకూడదు. ఔనా?

**డా. డారెల్ బోక్:** నిజమే.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఇది కేవలం ఒక పేరు. రెండొందల ఏండ్లు, మూడొందల ఏండ్లు. ఈ సువార్తలు ఎలా వ్రాయబడినాయనే అంశానికి, ఆనాడు జీవించిన ప్రజలకు దీనితోటి ఎలాంటి సంబంధము లేదు.

**డా. డారెల్ బోక్:** నిజమే, ఫిలిప్ జెన్కిన్స్ చెప్పిన మాటను మీరిక్కడ ఉదాహరించడం చాల సంతోషం, ఎందుకంటే అతడు చారిత్రక వేదాంత పండితుడు, ఈ సంగతులను గురించి లోతుగా పరిశీలించి, సునిశితమైన క్రైస్తవ దృక్పధంతోటి వ్రాశాడు. అతడి పుస్తకం, 'దాచబడిన సువార్తలు' ఇవే నిజమైన సువార్తాలనే వాదాన్ని పరిశీలిస్తున్నది. దీనిలోని సమస్యను, ఇవే నిజమైన సువార్తాలనే వాదంలోని అసత్యాన్ని ఇది చూపిస్తున్నది. దొరకని సువార్తలని నేనొక పుస్తకంరాశాను. ఈ అసత్యా వాదాలను గురించి నేను ఈ పుస్తకంలో వివరించాను. ఇలాంటి పుస్తకాలు ఏమని చెబుతున్నాయి? ఇవే మంటున్నాయి? ఇవి ఏం బోధిస్తున్నాయి? ఇలాంటి అంశాలను గురించి వీటి గత చరిత్రను గురించి చెబుతూ, ఇవి యేసును గురించి చెబుతున్న సంగతులు, ఆ కాలానికి వెళ్ళమని రాశాడు.

సువార్తలలో మనకు చెప్పబడిన సంగతులు గాని నాస్తికులు వ్రాసిన విషయాలను గురించి మనం వినిన అంశాలను గాని - అనేకమైన వాటిని వారు గుర్తిస్తారు. అపోస్తలులు ఈ పుస్తకాలను రాశారని వీరు అంగీకరించక పోవచ్చుగాని, వీటిల్లో రెండవ, మూడవ తరం క్రైస్తవులకు సంబంధించిన అనేక అంశాలున్నాయని, ఎంతో కొంత మేరకు యేసుతో వీటికి సంబంధమున్నదనీ వీరు అంగీకరిస్తారు.

కనుక, ఈ పుస్తకాల్లో కొంత మేరకు నాస్తిక వాదమున్నది. దీనిలో యేసుకు సంబంధమే లేదని తీవ్ర నాస్తికులు చెబుతున్నారు. ఇతరులు, ఊ, దీన్లో యేసు దీనిలో కొద్దిగా కనిపిస్తున్నాడు గాని, దీనిలోని మీ గత సంగతుల్ని కూడా మనం గమనిచాలంటున్నారు. కనుక ఇక్కడ రకరకాల వాదాలు జరుగుతున్నాయి. తరగతిలో చేరిన తరువాత మీ పిల్లలు గమనించాల్సిన విషయాలలో ఒక విషయమేమిటంటే, వివిధ ర్క్ల వ్యక్తుల అభిప్రాయలను వారు ఇక్కడ తెలుసుకుంటున్నారు గాని, ఈ తరగతిలో ఒకేస్థాయిలో ఉంచబడుతున్నారు గాని, నిజానికి, 1900 ఏండ్లుగా సువార్తలే మనకు నిజమైన ఆధారాలుగా ఉన్నాయని, దీన్లోని అంశాలు సత్యాలని పండితులు నమ్ముతున్నారని వారు గుర్తించాలి.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** ఊ, ప్రిన్సుటోన్ లోని ఎలైన్ పేగెల్స్ మాటల్ని పరిశీలిద్దాం. ఆమె అన్నది, "క్రైస్తవ్య మనగా ఏమిటని మన మిప్పుడు చూస్తున్నాం. కొన్ని నిర్దిష్టమైన ఆధారాలకు మాత్రమే క్రైస్తవ్యం ప్రాతినిధ్యం వహిస్తున్నది. పంతొమ్మిది వందల ఏండ్లుగా ఉన్న దాన్ని గురించి ఆమె చెబుతున్నది". అనేక అధారాల్లోంచి దేన్నీ ఎంచుకున్నారు. ఈ ఇతర రచనలకు మినహాయింపు నిచ్చి (ఇప్పుడు మనం కనుగున్న వాటికి) విమతములను నిషేదించారు. అవెందుకుకాంత ఆపాయకరం? మిమ్మల్ని ఇక్కడ ఒక ప్రశ్న అడుగుతున్నాను. నాస్తికులు సాధారణంగా ఎందుకు ఈ ,మాటను ఉపయోగిస్తున్నారు? ఈ వాదం The Davinci Code కూ, ఇలాంటి ఇతర గ్రంధాలకు ఉపయోగించబడింది. క్రైస్తవ్యాన్ని విజేతలు వ్రాశారనే ఈ వాదాన్ని గురించి వివరించండి.

**డా. డారెల్ బోక్:** మంచిది, ఇది కొంత వరకు నిజమన వచ్చు. సాధారణంగా చరిత్రాంశాలలోనుండి వాస్తవంగా కనపడుతున్న సంగతులను మనం ఆధారంగా ఎంచుకుని తీసుకుంటాం. మనం ఎంపిక చేసిన అధారాంశాల్ని మిగతా ప్రజలకు అందిస్తాం. ఈ ఆధారాలు విలువైనవాణి తలంచబడుతూ, అందించబడుతుంటాయి. విలువైన ఆధారాలను

అధికారంలో ఉన్న వ్యక్తులు, ఆధారాలను నియంత్రించే వ్యక్తులు తమ చేతులలో ఉంచుకుంటారు కనుక చరిత్ర విజేతలచే వ్రాయబడుతుందని మిగతాది తొక్కివేయబడుతుందనే అభిప్రాయం కలిగింది.

ఐతే ఇక్కడ మనల్ని పోరాపాతులోకి నడిపించే ఒక సంగతిని నేను తప్పక చెప్పాలి. 1945లో కనుగుణబడిన నాగ్ హమ్మాది గ్రంధాలలో, Apocryphon of John అనే గ్రంధం చాలా ముఖ్యమైనదిగా ఎంచబడుతున్నది. రెండవ శతాబ్దంలో వచ్చిన ప్రసిద్ధ మర్మజ్ఞానం నిండిన క్రైస్తవ గ్రంధం ఇది. నాలుగు వ్రాత ప్రతులుగా ఉన్నది - రెండు పొడవైన ప్రతులు. రెండు కొంచం చిన్న ప్రతులు. కొత్తగా కనుగొనబడిన మర్మజ్ఞాన గ్రంధంగా ప్రకటించారు. చాలా చక్కని సువార్త. ప్రజలందరికి రహస్యాల్ని గ్రహించాలనే ఆశ ఉంటుంది. ఇప్పుడది దొరికింది. అనేక మర్మాలు తెలిశాయి.

నిజానికి ప్రజలు Apocryphon of John ను చదివినప్పుడు - ఈ ఉద్యమాలకు, వాదోపవాదాలకు ప్రజల యొక్క అభిప్రాయాలకు ఇది అధారభూతమైన సువార్తగా ఉన్నదని ప్రజలు తలంచడం మొదలు పెట్టారు, దీన్లోని కధ పరిచయమైనదిగా కనిపిస్తున్నదనుకున్నారు. దీనికి కారణమేమిటంటే, రెండవ శతాబ్దం చివరన, దాదాపు 180 సంవత్సరంలోనే ఇరేనియసు ఈ సువార్త కధను గురించి వ్రాశాడు. కనుక ఈ కొత్త, తప్పిపోయిన, రహస్యమైన, మర్మమైన ఎవరికీ తెలియని సువార్తలు చాలా ఏళ్ళ క్రితంనుండే ఉన్నాయని ప్రజలు గుర్తించారు - 1800 సంవత్సరాల నుండి కనుక, మనం ఏదో సరికొత్త అంశాన్ని, నూతన అంశాన్ని కనుగొన్నామనే ఆలోచన పొరపాటు ఆలోచన, ఇది అతిశయోక్తి.

కొన్ని సార్లు మనం ఇలాంటి సంగతుల తోటి, అతిశయోక్తినీ, కొంత సత్యాన్నీ అందుకుంటుంటాం. నిజంగానే, చరిత్ర తరచుగా విజేతల చేతనే వ్రాయబడుతుంది. వినపడిన మరొక సత్యమేమిటంటే, విజేతలు కొన్నిసార్లు విజయానికి అర్హులు. ఎందుకంటే ఈ ఉద్యమం ప్రజాభిప్రాయాన్ని సంతరించు కున్నదనేందుకు చరిత్రకు సంబంధించిన అనేక కారణాలు, కనపడుతున్నాయి. దీన్లోని అంశాల్ని యేసు క్రీస్తు, అపోస్తలులు జీవించిన కాలంవరకు వెళ్లి ఆ గతంలోని కొన్ని సత్యాలను మనకు అందిస్తున్నాయి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఔను, నిజానికి, ఈ నాగ్ హమ్మాది గంధాలను పరిశీలించిన ఆనాటి సంఘనాయకులలో కొందరు, స్సంఘం ఇలాంటి పుస్తకాలను చదవడం మంచిది కాదని గట్టిగా చెప్పారు. ఇతర కారణాలతో వీటిని నిషేదించారు. లేక అపోస్తలుల తర్వాత ఇవి వ్రాయబడినవాణి వీటిని తిరస్కరించారు.

**డా. డారెల్ బోక్:** వారిది సమస్యలు నిండిన సిద్ధాంతం - యేసును గురించి ఇది చెప్పిఅన సమస్యల వలనే కాదు. దేవుని గురించి ఇది చెప్పిన వేదాంతం వలన ఇది సమస్యాపూరితమైంది. యూదాయిజంపై, క్రైస్తవ్యానికున్న గౌరవాన్ని బట్టి ఇది దాన్లోంచి బైటకొచ్చింది. నిజానికి, ప్రధమ అపోస్తలులు సమాజ మందిరానికి వెళ్లి చెబుతుండేవారు. ఆదిలో అబ్రహాము కాలంలో దేవుడు తన ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ఈనాడు ఈవిధంగా పూర్తయిందని వారు ప్రజలకు చెప్పేవారు.

పాత నిబంధన, హెబ్రీ లేఖనాలలోని ప్రాదానంశాల నన్నిటిని వారు అంగీకరించారు. దేవుడే సృష్టికర్త సృష్టిమంచిదిగా ఉన్నదనేది ఈ ప్రధాన అంశాలలో ఒకటి. మరి, Apocryphon of John లోనూ, సృష్టిని గురించి చెప్పే మర్మజ్ఞాన సువార్తలలోను దేవుడు సృష్టించాడు గాని, చిన్న దేవుళ్ళు సృష్టిస్తారు. మొదటి నుంచి వారు ఈ పనిని తప్పుగానే చేశారు. కనుక, దేవుడు సృష్టించక పోవడమే కాక ఆదియందు సృష్టి మంచిదిగా లేదు. మొదట్నుంచీ అది చేదుగానే ఉన్నది. ఈ ద్వంద్వసిద్ధాంతం, ఈ సుఖభోగాలలోకం, ఆత్మీయలోకంకన్నా తక్కువ అని అభిప్రాయపడడాన్ని 'నెయొ - ప్లాతోనిజము' అంటున్నారు. ఇది యూదాయిజం కాదు. ఆది క్రసితవ ఉద్యమానికి జీవం పోసిన యూదాయిజం ఇదికాదు. ఆదిమ తరాల క్రైస్తవ విశ్వాసానికి ఈ సిద్ధాంతాలు వెళ్ళే అవకాశం ఎంతమాత్రం లేదు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** సంఘం పాత నిబంధన సిద్ధాంతాలను అంగీకరించి, యేసు క్రీస్తు ఎవరు అనే అంశాన్ని, ఆయన మరణించి తిరిగి లేచాడనే సంగతిని, ఆయనే రాక్షకుదనీ అంగీకరిస్తే వారు ఆరాకమైన వేదాంతాన్ని వెంటనే తిరస్కరించి యుండేవారు.

**డా. డారెల్ బోక్:** మీరన్నది నిజం. కనుక ఇక్కడ కలగాపు వేదాంతం లభించింది, ఇది కాలానికి సంబంధించిన వేదాంతాన్ని ఒకరకమైన క్రైస్తవ్యంతో కలిపేందుకు ప్రయత్నిస్తున్నది. ఇది రూపు మారిపోయిన క్రైస్తవ్యం. మెలికలు తిరిగిపోయిన క్రైస్తవ్యం, దీన్ని సంస్కృతిలో కలపాలని ప్రయత్నించారు. ఇది గొప్ప ప్రాజాధారణ పొందింది. రెండవ శతాబ్దంలో ఇది పెద్ద ఆపాయం. ఆదిమ సంఘం యొక్క అనేక చారిత్రాత్మక వివరాలు, ఆదిమ తరాల తరువాత వచ్చిన తరాల యొక్క సంగతులు, అనేకం దీనిలో ఉన్నాయి. ఐతే ఈ పండితులు వాదిస్తున్న రీతిలో యేసును గురించీ, కొత్త నిబంధనను గురించి మన అవగాహనను ఇది ప్రభావితం చెయ్యదు?

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మంచిది, కొంచం విరామం తీసుకుందాం. తిరిగి వచ్చిన తర్వాత సువార్తలు ఎలా లభించాయనే అంశాన్ని పరిశీలిద్దాము? యేసుతో ప్రారంభించి, అపోస్తులులను గమనిద్దాం. తర్వాత అదెలా విస్తరించింది? దాన్ని గురించి విరామం తర్వాత చర్చిద్దాం చూస్తూనే ఉండండి.

***

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మంచిది, మళ్ళీ వచ్చాం. మనం డా. డార్రెల్ బోక్ తోటి చర్చిస్తున్నాం. ఈయన, లూకాసువార్త, అపోస్తులులకార్యములలో ప్రపంచ ప్రసిద్ధ అందితుడు డార్రెల్. ఇప్పుడు నేను మిమ్ములను అడగదలచిన ప్రశ్న క్రైస్తవ వేదాంతంలోని ప్రధానాంశాలు, సంఘంలో మనకు నేర్పించబడుతున్న సిద్ధాంతాలు, యేసు వద్దనుండి, తర్వాత అపోస్తులులనుండి మనకు చేరాయని ఎలా గుర్తించగలము. ముందు నుండి లేదా వెనక నుండి చెప్పండి. దీనిని ఎలా వివరిస్తారు?

**డా. డారెల్ బోక్:** చూడండి, నోటిమాటల ద్వారా, పారంపర్యంగా వచ్చిన సిద్ధాంతాల్ని గురించి చర్చిస్తున్నాము. మనం మాటల సంస్కృతిలో జీవిస్తున్నాం. మొదటి పుస్తక రచన మన సంస్కృతి కాదు. కనుక నోటి మాటలలో వార్తల వెళ్తుండేది, ఒకటి నుండి మరొకరికి, సమాజం నుండి మరొక సమాజానికి ఐతే. ఈ సత్యాన్ని బట్టి తరగతి గదిలో యేమని చెబుతున్నారంటే, చూడండి, సంఘటన జరిగిన చాలా కాలం తర్వాత వాటిని గురించి పుస్తకాల్లో రాశారు సువార్త సంఘటనల తర్వాత 40-60 ఏళ్ళకు వాటిని గురించి రాశారు. చాలా పెద్ద విరామం కనుక ఈ విరామంలో అనేక అంశాలు తప్పిపోతాయి.

ఇక్కడ, మాటల చరిత్రలోని సమస్య ఏంటంటే మనకు ఆధారాలు దొరకవు. సాక్ష్యాధారాలు ఏమీ ఉండవు. ఆదికాలంలో మాట లేలా పని చేశాయో మనం ఆలోచించాలి. కనుక ఆకాలంలో రకరకాల సంఘటనలు జరిగాయని వాదిస్తున్నారు. వివిధరకాలైన మార్పులు ఈ కథలో జరిగాయని చెబుతున్నారు. చాలా పెద్ద చర్చగా మారింది - ఎలా వివరించాలి? ఆ కాలంలో జరిగిన సంఘటన మధ్య, పెద్దలోయల వంటి మార్పులను కథకు జోడించారు. కనుక ఈ ఆధారాల్ని నిజంగా జరిగిన సంఘటనలు కావు. మధ్యనున్న విరామాన్ని మనం గమనించాలి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఔను, యేసు క్రీ. శ. 30లో చనిపోయి యుంటే, ఇది మొదటి విరామం - మొదటి కొత్త నిబంధన పుస్తకం ఎప్పుడు వెలువడిందో మనము చెప్పగలము. మధ్యలో విరామం ఉన్నది.

**డా. డారెల్ బోక్:** నిజమే. మరి పలువురు పండితులు సువార్తలు 60లలో వ్రాయబడిన వన్నారు - కనీసం మొదటి మూడు. యోహాను 90లలో వ్రాయబడిందన్నారు. ఇతరులు మొదటి మూడు సువార్తలు 80లలో 90లలో వ్రాయబడిన వన్నారు. అక్కున సంఘటనకు, వ్రాయబడిన కాలానికి, మధ్య 30 నుండి 50, 60 సంవత్సరాల వ్యత్యాసం కనబడుతుంది. చాలా పెద్ద విరామం. ఈ కాలంలో చాలా సంగతులు జరిగి ఉండగలవు. నిజానికి, చాలా సంగతులు జరిగాయనే చెబుతున్నారు.

ఐతే నేను ఈ విరామానికి, వెనక్కి దొర్లించాలను కుంటున్నాను. మన మాటల సంస్కృతిలో ఉన్నాం. దాన్ని తెరిచి చూస్తే, ఈ వేదాంతాన్ని మనం వెనక్కు పౌలు వద్దకు గెంతించగలం. పౌలు, ఈ సిద్ధాంతాన్ని అందుకునే అర్హత కలిగిన వాడు. ఎందుకంటే అతడు ఆ దశమాంకాంలో మరణించాడు. 50 లలో, 60 లలో పత్రికలూ రాశాడు. ఐతే 30 లలో కలిగిన అనుభవాలను గురించి వ్రాశాడు. 30 లలో నమ్మిన దాన్ని గురించి రాశాడు. విరామం ఎమవుతున్నదో చూడండి. ఔను తగ్గుతున్నది. వెనకోస్తున్నది. అక్షరాల సంఘటన నలబై కొచ్చింది. మనం చెబుతున్న సంఘటన తర్వాత రెండు సంవత్సరాల్లో పౌలు మారు మనస్సు పొందాడని పలువురు పండితులు గుర్తిస్తున్నారు. మారు మనస్సుకు ముందు క్రీస్తు వ్యతిరేకిగా అతడు విశ్వాసుల నందరినీ హింసిస్తూఉన్నారు. అతడి మారుమనస్సు దినం మనల్ని తగినంత వెనక్కి తీసుకెళ్ళడం లేదు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఔను. యేసు 30 లో చనిపోయాడను కుందాం. పౌలు, 31-32లో మారు మనస్సు పొందాడు. ఔనా?

**డా. డారెల్ బోక్:** ఔను.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** అతడు మొదటి కొరింధీ పత్రికను 50లలో వ్రాశాడు 40లలో ఇతర పుస్తకాల్ని గలతీ పత్రికను రాశాడేమో కనుక మీరు-

**డా. డారెల్ బోక్:** ఐతే తన మారుమనస్సు గురించి చెబుతున్నాడు. తన మారుమనస్సును గురించీ, 30 లలో యేసుతో కలిగిన అనుభవాన్ని గురించీ చెబుతున్నాడు. కనుక ఏమి జరుగుతున్నదనే విషయంలో మనం సంఘటనలకు పైన ఉన్నాం. అతడికి పెతురుతో సంబంధమున్నది. పౌలు, యాకోబు, పేతురులు ఒకరికొకరు పరిచయిస్తులే. ఒకర్తో ఒకరు మాట్లాడుకునేవారు. కనుక, ఈ అపోస్తలులుకలిసి బోధిస్తున్న సిద్ధాంతాన్ని పౌలు తర్వాతి తరాలకు కూడా తెలుపదలచాడు. మొదటి కొరింధీ పత్రిక 15లో తాను అందుకున్న ఉపదేశమును గురించి వివరిస్తున్నాడు, క్రీస్తు వ్యతిరేకిగా ఉన్నవాడు, క్రీస్తును తెలుసుకుని. మారు మనస్సు అనుభవాన్ని పొంది, యేసు క్రీస్తును గురించి ప్రధానాంశాలకోసం ఈ విరామం తరిగిపోవడం చూస్తున్నాం.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** విరామం తగ్గిందన్నారు. అనగా అర్థం ఏమిటి? మనం సంఘటనలపై నున్నాం కదా?

**డా. డారెల్ బోక్:** నిజమే. మనం సంఘటనలపైనున్నాం. అంతేకాక, సిలువ శిక్ష 30లోనా 33 లోనా అనే సందేహం ఇక్కడ మనకది అవసరంలేదు. మనమిక్కడ ఏంచెబుతున్నామంటే, ఈ సంఘటనల తర్వాత రెండేళ్లలో జరిగిన మారు మనస్సు, సంఘటనల వలన జరిగిన హింసల్ని గురించి చెబుతున్నాం. ఆధారాల విషయంలో మనం ఈ సంఘటనలకు పైనే ఉన్నాం. కనుక మనము నోటి మాటల్ని నొక్కి వేయగల గదిని కనుగొన గలిగితే, ఆయా సంఘటనలతో సంబంధమున్న ప్రజల అభిప్రాయాలను వారు వ్రాస్తున్న సంగతులను ఇంతకంటే అధికంగా నొక్కి వేయలేము.

ఐతే, సైధాంతిక ప్రతిబింబమున్నదనేది సత్యమే. ఆలోచనలను తెలుపడం, అభిప్రాయాలను చెప్పడంలో కూడా వేదాంత సిద్ధాంతాలు అభివృద్ధి చెందటం అనేది ఇమిడి ఉంటుంది. కొత్త నిబంధన పుస్తకాలలోని మాటలో మనకీ అంశం కనబడుతుంది. ఐతే యేసు పునరుతానమనే ప్రధానాంశం, ఘనపరచబడటం, నీతిమంతునిగా తీర్చబడటం, క్రీస్తు శిష్యులు దీనిని నమ్మడం, ఇలా వ్రాయబడిన సంఘటనల్ని 30 దశకంలో జరిగాయి. అందరికీ తెలిసిన బైబిలు పండితులు మార్టిను హెంజెల్, ఇతరులు ఈ సంఘటనలకు పైన, ఈ సంఘటనలకు పైన ప్రధాన సిద్ధాంత విశ్వాసాలున్నాయని వ్రాశాడు. నిజానికి హెంజెల్ ఇలాంటి అభిప్రాయాన్ని తెలిపాడు, "ఈ సంఘటనల తర్వాత వచ్చిన దశాబ్దాలలో కన్నా, ఈ సంఘటనలు జరిగిన వెంటనే, మరియు ఈ సంఘటనల నీడలాలోని ప్రతిరూపాలలోను, ఆకాలంలో అత్యధికమైన వేదాంత సిద్ధాత సిద్ధాంతాలు పుట్టుకుని వచ్చాయి."

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఊ, ఆవేదాంతం ఎక్కడనుండి వచ్చిందని మీరు ఇప్పుడు అడగాలి ఎందుకంటే మనం అపోస్తలులకు దూరంగా వెళ్ళిపోతున్నాము. చరిత్రలో మూడు, నాలుగవ శతాబ్దంలోకి మనం వెలుతున్నాము.

ఎందుకంటే ఆ ప్రారంభకాలంలో మాటల సంస్కృతిలో వేదాంతం సిద్ధాంతం చాలా తీవ్రంగా ఉండేది. అదెక్కన్నుంచి వచ్చింది?

**డా. డారెల్ బోక్:** మొదటి శతాబ్దం ప్రారంభంలో వేదాంతం తీవ్రంగా ఉండటమేకాదు - నిజమే, యేసు దీన్ని శిష్యులకు నేర్పించినందున వారు దీన్ని ఇతరులకు అందిచారంటున్నారు. ఇది నిజమైన అంశంలాగే కనిపిస్తున్నది. ఐతే మొదటి, రెండు శతాబ్దాలలో కూడా సిద్ధాంతం మార్పుల్లేకుండా ఉండేది. సంఘ నియమాలకు వెళ్లక ముందు మనం ఈ రచనలను చూసినట్లైతే, గుర్తింపు పొందిన పుస్తకాల్ని చూస్తే, దైవావేశము వలన వచ్చిన ఈ 27 ప్రత్యేక పుస్తకాలు; గుర్తింపు పొందిన గ్రంథాలున్నప్పుడు కూడా ఉన్నాయి. మీ బైబిల్లో రోమా పత్రిక తెరవండి. మొదటి కొరింథీయులకు పత్రిక తెరవండి, అని చెప్పకుండానే సంఘం సిద్ధాంతాల్ని బోధించాల్సి వచ్చింది. వారికి ఒక సువార్త, లేక పౌలు వ్రాసిన రెండు పత్రికలూ తెలిసుండవచ్చు. ఈ రచనలన్నిటిలోను ఏమార్పూ లేకుండా ఉన్న వేదాంతాన్ని మనమిప్పుడు వెనుదిరిగి పరిశీలించగలం. వీటన్నిట్లో ఒక ప్రధానాంశం ఉన్నది. ఈ అంశం 30 దశకం నుండి మార్పుల్లేకుండా, బైబిలు పుస్తకాల చర్చాకాలం వరకు, ఇరేనియసు వరకు సాగిపోయింది. సమాజంలో తరతరాలుగా ప్రధానాంశం అందించబడిందని, ఇది తెలుపు తున్నది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** సరే. దాదాపు ప్రతి పుస్తకంలోనూ ఉన్న ఈ ప్రధాన సిద్ధాంతాలను గురించి మీరు తెలియ జేశారు. మంచిది మీరు దీనిలో అనుమానాలు లేకుండా కనుగొన్న కొన్ని సంగతులను వివరించండి.

**డా. డారెల్ బోక్:** దేవుడే సృష్టికర్త. మనకు రక్షకుడు అవసరమై యున్నాడు. పాత నిబంధనలోని వాగ్దానాలను బట్టి ఆయన అరుదెంచాడు. ఆయన నీతిమంతునిగా తీర్పు తీర్చబడతాడు. ఈలోకంలో ఆయన ఘనమైన పాత్రను పోషిస్తాడు. రక్షణలో శరీరం, ఆత్మ, మనసు ఇమిడి ఉన్నాయి. ఆత్మ మనసు మాత్రం కాదు. ఈ ప్రధానాంశాలు రెండు శతాబ్దాలుగా లోకంలో కొనసాగిపోయాయి. వీటిలో మార్పులు రాలేదు. ఇవన్నీ, పైనచెప్పబడిన ప్రధానాంశాలన్నీ మొదటి రెండు శతాబ్దాలలోని రచనలలో ఉన్నాయి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** యేసే దేవుడనే అంశం.

**డా. డారెల్ బోక్:** యేసే దేవుడనే అంశం అన్నిటిలో ఉన్నది. యేసే దేవుడని కొత్త నిబంధన ఆధార గ్రంథాలు కూడా చెప్పాయి. కొన్ని కొత్త నిబంధన ఆధారాలలో కొందరు నాస్తికులు ఆయన దేవుడు కాదన్నా, ఆయన దేవుడే. ఆయన దేవుడని వారు చెప్పక పోయినా ఆయన తన పనులద్వారా తాను దేవుడనని తెలుపుకున్నాడు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది. ప్రజలారా! యోహాను 3:16, దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను కాగా తన అద్వితీయ కుమారుని యందు విశ్వాసముంచు ప్రతివాడు నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. తారతరాలుగా అందించబడుతున్న ప్రధాన అంశం ఇదే. మనం వచ్చేవారం చూడదలచుకున్నది,

కచ్చితంగా అందించబడిందా? లేక కాల క్రమంలో ప్రజలు దానిని కల్పించి జోడించారా? దాని గురించి చర్చిద్దాము. వేచియుండండి.

మరిన్ని కార్యక్రమాలను చూడటానికి మా ఉచిత

ది జాన్ ఆంకర్బర్గ్ షో app

"Pray to accept Jesus Christ" @JAshow.org ను చేసుకోండి.

కాపీరైట్ 2015 ATRI.